ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.12.2024 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన 71 వేల మందికి పైగా యువతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు నియామక పత్రాలు అందజేశారు.
2. దేశ రాజధాని ఢిల్లీలో శాసనసభ ఎన్నికలకు ముందు బిజెపి - ఈ రోజు ఆప్ ప్రభుత్వంపై ఛార్జిషీట్ విడుదల చేసింది.
3. నీట్ - అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఖాళీగా ఉన్న మెడికల్ సీట్లను ప్రత్యేక రౌండ్ కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేయాలని సుప్రీంకోర్టు - మెడికల్ కౌన్సెలింగ్ కమిటీని ఆదేశించింది.
4. ఉత్తర భారతదేశంలో చలి తీవ్రత కొనసాగుతుంది. పలు రాష్ట్రాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

------------------------

## FUR REV DAY PM-ROZGAR MELA

గత ఏడాదిన్నర కాలంలో దేశంలోని యువతకు దాదాపు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. కొత్తగా నియమితులైన వారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 71 వేలకు పైగా నియామక

పత్రాలను మోదీ ఈ రోజు పంపిణీ చేశారు. ఈ ఉద్యోగాలను పూర్తి పారదర్శకతతో అందిస్తున్నామని, కొత్తగా నియమితులైన వారు అంకితభావం, సమగ్రతతో దేశానికి సేవ చేస్తున్నారని అన్నారు. గత పదేళ్లుగా దేశంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడానికి నియామక ప్రక్రియ జరుగుతోందని మోదీ తెలిపారు. రోజ్‌గార్ మేళాలు యువతకు సాధికారత కల్పిస్తూ, వారి సామర్థ్యాన్ని వెలికితీస్తున్నాయని మోదీ అన్నారు. దేశ యువత సామర్థ్యం, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. ప్రభుత్వ విధానాలు, నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధికి కొత్త అవకాశాలు కలుగుతున్నాయని ప్రధానమంత్రి చెప్పారు. మాతృభాషలో పరీక్షలను అనుమతించడం ద్వారా 13 భాషలలో నియామక పరీక్షలను నిర్వహించడం ద్వారా గ్రామీణ యువత, అణగారిన వర్గాలకు భాషా అడ్డంకులను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని అన్నారు. 2047 నాటికి భారతదేశం - అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి కట్టుబడి ఉందని, ప్రతిభావంతులైన యువతకు సాధికారత కల్పించడంపై ప్రభుత్వ విధానాలు దృష్టి సారిస్తాయని మోదీ అన్నారు. దేశం అభివృద్ధి - యువత కృషి, సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి అనేక పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రతి పథకాన్ని యువతను దృష్టిలో పెట్టుకుని రూపొందించామని మోదీ అన్నారు. అంతరిక్ష రంగంలో భారతదేశం తన విధానాలను మార్చుకుందని, రక్షణ రంగంలో తయారీని కూడా ప్రోత్సహించిందని, దీని వల్ల దేశ యువతకు ఎక్కువ ప్రయోజనం చేకూరిందని అన్నారు. నేడు

భారతదేశం మొబైల్ తయారీలో ప్రపంచంలో రెండవ అతిపెద్ద దేశంగా, ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా మారిందని మోదీ  చెప్పారు.

**NSD**

---------------------------------

**SC-NEET**

భారతదేశంలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని గమనించిన సుప్రీంకోర్టు, నీట్ - అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఖాళీగా ఉన్న మెడికల్ సీట్లను భర్తీ చేయడానికి ప్రత్యేక రౌండ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించింది. నీట్ - అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఖాళీగా ఉన్న మెడికల్ సీట్లను కూడా జనరల్ కేటగిరీ కోటాగా మార్చాలని, రాష్ట్ర అడ్మిషన్ అథారిటీల ద్వారా భర్తీ చేయాలని న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, కె.వి విశ్వనాథన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. దేశం తీవ్ర వైద్యుల కొరతను ఎదుర్కొంటున్నప్పుడు విలువైన మెడికల్ సీట్లు వృధా కాకూడదని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. ఖాళీగా ఉన్న సీట్లకు కొత్తగా ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి ఈనెల 30 లోపు అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఏ కళాశాల కూడా విద్యార్థులను నేరుగా అడ్మిషన్ చేసుకోవడానికి అనుమతించరాదని, రాష్ట్ర అడ్మిషన్ అథారిటీల ద్వారా మాత్రమే నిర్వహించాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రత్యేక అడ్మిషన్ ప్రక్రియ వల్ల భంగం వాటిల్లరాదని, వెయిటింగ్ లిస్ట్ లో ఉన్న అభ్యర్థులకు మాత్రమే అడ్మిషన్లు జరుగుతాయని కూడా స్పష్టం చేసింది.

**NSD**

-----------------------------

## REV. BJP - CONG AMBEDKAR

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను - ప్రతిపక్ష పార్టీ ప్రతి రోజు అవమానిస్తోందని బిజెపి ఈ రోజు కాంగ్రెస్ ను విమర్శించింది. బీజేపీ సీనియర్ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ ఈ రోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 1952 లోక్‌సభ ఎన్నికలు, 1954లో జరిగిన ఉప ఎన్నికలలో డాక్టర్ అంబేద్కర్ ఓటమికి కారణం కాంగ్రెస్సేనని ఆరోపించారు. డాక్టర్ అంబేద్కర్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం నుండి రాజీనామా చేయవలసి వచ్చిందని ఆ ప్రభుత్వ పాలనలో - భారతరత్న అవార్డు ఇవ్వలేదని కూడా రవి శంకర్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ పేరుతో కాంగ్రెస్ ఎటువంటి స్మారక చిహ్నాలు నిర్మించలేదని కూడా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతకు గౌరవం ఇచ్చే విషయంలో కాంగ్రెస్ కపటంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బాబా సాహెబ్‌ను అవమానించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని కోరారు.

**NSD**

---------------------------

## BJP- AAP CHARGESHEET

దేశ రాజధాని ఢిల్లీలో శాసనసభ ఎన్నికలకు ముందు బిజెపి ఈ రోజు ఢిల్లీ ప్రభుత్వంపై ఛార్జిషీట్ విడుదల చేసింది. పార్టీ సీనియర్ నాయకుడు అనురాగ్ ఠాకూర్, ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఇతర నాయకులు ఆప్ ప్రభుత్వం - ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ ఛార్జ్ షీట్ ను విడుదలచేశారు. ఈ సందర్భంగా అనురాగ్ సింగ్ మాట్లాడుతూ.. ఆప్ కన్వీనర్

అరవింద్ కేజ్రీవాల్ తప్పుడు వాగ్దానాలు చేసి, ఢిల్లీ ప్రజలను తప్పుదారి పట్టించారని ఆరోపించారు. యమునా నదిలో కాలుష్యం, ఢిల్లీలో వాయు కాలుష్యం, నగరంలో అవినీతి, ఇతర అంశాలపై కేజ్రీవాల్‌ను తప్పుబట్టారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ పథకాలను అమలు చేయనందుకు ఆప్‌ను విమర్శించారు. ఆప్ పూర్వాంచల్ ప్రజలను అవమానించిందని కూడా ఠాకూర్ ఆరోపించారు. అవినీతి రహిత పాలన పేరుతో ఆప్ అధికారంలోకి వచ్చిందని, కానీ నగరంలో వరుస అక్రమాలు జరిగాయని, అవినీతి ఆరోపణలపై ఆప్‌కు చెందిన పలువురు నాయకులు జైలుకు వెళ్లారని కూడా ఆయన ఆరోపించారు.

**NSD**

-------------------------------

**TRIBUTES**

మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద నెక్లెస్ రోడ్డు పీవీ జ్ఞానభూమి వద్ద రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయనకు నివాళులర్పించారు.  దేశ ఆర్థిక వ్యవస్థకు, రాజకీయాల్లో పీవీ నర్సింహా రావు చేపట్టిన కీలక సంస్కరణలను అనేక మంది కొనియాడారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఆయనకు నివాళులర్పించారు. పీవీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా నివాళులర్పించారు. దేశ ఆర్థిక ప్రగతికి దిశ నిర్దేశం కావించిన ఘనత పీవీ నర్సింహారావుకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సందేశంలో పేర్కొన్నారు.

సంస్కరణలతో దేశంలోని సంక్షోభాలను పీవీ నర్సింహారావు అధిగమించారని తద్వారా దేశాన్ని ayFవృద్ధి దిశగా ముందుకు నడిపించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

**DESK**

-------------------------

## OVERALL COLD WAVE

ఉత్తర భారతదేశంలో చలి తీవ్రత కొనసాగుతుంది. పలు రాష్ట్రాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.   జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో – చలిగాలులు వీస్తున్నాయి, భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఈ రాష్ట్రాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. హిమాలయ ప్రాంతంలో, జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లో భారీగా మంచు కురుస్తోంది. జలపాతాలు వాగులు గడ్డకట్టాయి. శ్రీనగర్‌లో రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 4.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. కుల్గాం జిల్లాలోని కొనిబాల్ గ్రామంలో మైనస్ 6.5 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.  మైదానాల్లో కూడా ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. చండీగఢ్‌లో 0.8 డిగ్రీల సెల్సియస్ చలి నమోదైంది. పంజాబ్‌లోని అదంపూర్‌లో 1.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఈ నెల 26 నుంచి వాతావరణం మరింత క్షీణిస్తుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 27 నాటికి నైరుతి రాజస్థాన్‌పై తుఫాను ఏర్పడే అవకాశం ఉందని కూడా పేర్కొంది.

**NSD**

------------------------------

## JAISHANKAR VISIT

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రేపటి నుండి ఆరు రోజుల పాటు అమెరికాలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో కీలక ద్వైపాక్షిక, ప్రాంతీయ ప్రపంచ అంశాలపై చర్చించడానికి అమెరికా విదేశాంగ మంత్రితో సమావేశమవుతారు. డాక్టర్ జైశంకర్ అమెరికాలో భారత కాన్సుల్ జనరల్స్ సమావేశానికి కూడా అధ్యక్షత వహిస్తారు.

**NSD**

---------------------

**SANJIO EP-I**
**23.12.2024**
**JAISHANKAR VISIT**

External Affairs Minister, Dr. S. Jaishankar will be on a six-day visit to the United States of America from tomorrow. During the visit, he will meet counterparts to discuss key bilateral, regional and global issues. Dr. Jaishankar will also chair a conference of the Consul Generals of India in the USA. **<><>RAHISUDDIEN/1742**

**SANJIO EP-I**
**23.12.2024**
**SC-NEET**

The Supreme Court has directed the Medical Counselling Committee to conduct a special round of counselling to fill vacant medical seats for National Eligibility cum Entrance Test (NEET) undergraduate courses while noting the acute shortage of doctors in India.

A bench of Justices BR Gavai and KV Viswanathan further directed that the vacant NRI seats would also be converted into the general category quota and should be filled through the State Admission Authorities. The court said in its order stated that the precious medical seats should not go to waste when the country is facing acute shortage of

Doctors. It said the Admission Authorities are, therefore, directed to hold a fresh stray or special counselling for the seats remaining vacant and complete the admission process before 30th December 2024, in any eventuality.

The bench further directed that no college would be permitted to admit students directly and admission should be conducted only through the State Admission Authorities. It also clarified that the stray or special admission process should not disturb the admissions, which are already finalised and the admissions would be made only from the waitlisted candidates.

**<<<>>> SANJEEV/NET/1700/HRS/**

**MN DP-I**

**23.12.2024**

**REV. BJP - CONG AMBEDKAR**

BJP today continued its attack on Congress accusing the opposition party of regularly insulting the architect of the Constitution Dr. B R Ambedkar. Briefing the media in New Delhi, senior party leader Ravi Shankar Prasad alleged that it was Congress which ensured Dr. Ambedkar's defeat in 1952 Lok Sabha polls and later in bypolls in 1954. He also said Dr. Ambedkar was forced to resign from the Jawaharlal Nehru government and was not awarded Bharat Ratna during its rule. Mr Prasad also quoted the resignation letter of Dr Ambedkar to target the opposition party. He also said the Congress did not build any memorials in the name of Dr Ambedkar. The BJP leader accused the Congress of being hypocritical on the issue of giving respect to the architect of Indian Constitution. He asked Congress to tender an apology for humiliating Baba Saheb.

**<><>DIWAKER/1409 HRS**

**MN DP-I**

**23.12.2024**

**OVERALL COLD WAVE**

Northern India is experiencing a severe cold wave, with states like Jammu and Kashmir, Himachal Pradesh, Punjab, and Madhya Pradesh grappling with freezing temperatures and heavy rains. The Indian

Meteorological Department has issued orange alert for several districts of these states, attributing the extreme weather to an incoming western disturbance. More in this report:

In the Himalayan region, Jammu and Kashmir and Himachal Pradesh have been covered in frost and snow, with waterfalls and streams freezing over. Srinagar recorded a biting nighttime low of minus 4.6 degree celcius, while Konibal village in Kulgam district was the coldest in the region at a staggering minus 6.5 degree celcius. Temperatures in the plains have also dropped sharply. Chandigarh recorded a chilling 0.8 degree celcius, while Punjab's Adampur registered 1.8 degree celcius. Delhi and its neighboring regions had light rainfall and dense fog, further adding to the wintry conditions.

The IMD has warned of worsening weather as the western disturbance is set to impact Northwest India from December 26. An induced cyclonic circulation over southwest Rajasthan is expected to form by December 27.

In Uttarakhand, the Met Department has forecast snowfall in areas above 3,000 meters in altitude, while light to moderate rain is likely to affect the plains. In Ladakh, moderate-intensity western disturbance is expected to bring cloudiness and light to moderate snowfall at scattered locations between December 27 and 29. With inputs from regional correspondants, VISHNU PS, AKASHVANI NEWS.

<><><> VISHNU/SAKSHI SINGH**-DEHRADUN/KHURSHEED YOUSUF-LEH/1405 HRS**

**MN DP-I 23.12.2024**

**FUR REV DAY PM-ROZGAR MELA**

Prime Minister Narendra Modi today said that around ten lakh government jobs have been provided to the youth of the country in the last one and half year. Mr Modi said this while distributing more than 71 thousand appointment letters to newly appointed recruits through video conferencing. He said, these jobs are being provided with complete transparency, and the new recruits are serving the nation with dedication and integrity. Mr Modi said that there is a campaign going on to provide government jobs in various Ministries, Departments and institutions of the country for the last ten years.

Prime Minister Modi said that Rozgar Melas are empowering the youth and unlocking their potential. He said, the full utilisation of the

potential and talent of the country's youth is a priority of the government. Mr Modi highlighted that due to the policies and decisions of this government, new opportunities for employment and self-employment are being created in rural India. He said, the government has also addressed language barriers for rural youth and marginalized communities by allowing learning and exams in the mother tongue, and providing recruitment exams in 13 languages. Mr Modi said, India is committed to becoming a developed nation by 2047 as the country's policies and decisions focus on empowering its talented youth. He underscored that the development of a country relies on the hard work, capability, and leadership of its youth.

Prime Minister Modi highlighted that the government has launched several schemes like Make in India, Atmanirbhar Bharat Abhiyan, Startup India, Stand Up India, Digital India and every scheme has been made keeping the youth at the centre. The Prime Minister said, India has changed its policies in the space sector. He said, India also promoted manufacturing in its defence sector and the youth the country benefited the most from this. Mr Modi highlighted that today India has become the second largest country in the world in mobile manufacturing and third-largest startup ecosystem in the world.

**<><>DIPENDRA/PALLAVI/1312**

**NASEEM DP-I**

**23.12.2024**

**BJP- AAP CHARGESHEET**

BJP today released chargesheet against Delhi government ahead of assembly polls in the national capital. Senior party leader Anurag Thakur, Delhi BJP Chief Virendraa Sachdeva and other leaders unveiled the document accusing the AAP government of misgovernance and not fulfilling the promises made to the people.

Speaking on the occasion in New Delhi, Mr. Thakur alleged that AAP Convenor Arvind Kejriwal made false promises and misled the people of Delhi. He also listed out pollution in the Yamuna River, air pollution in Delhi, corruption in the city and other issues to target Mr. Kejriwal. The BJP leader also hit out at the AAP for not implementing the Central government's Jal Jivan Mission and Ayushman Bharat Schemes in Delhi. Mr Thakur also accused Mr. Kejriwal of insulting the people of purvanchal. He also alleged that the AAP had come to power in the name of corruption

free governance but a series of irregularities happened in the city and several leaders of AAP went to jail on the charges of corruption.

**(BYTE- Anurag Thakur)**

Mr. Thakur asserted that people of Delhi will defeat the AAP in the upcoming assembly polls as they have realised that Mr. Kejriwal is what he called friends of corrupts.

<><>DIWAKER/1225